# ★ శంకరం బావ! ★

"గిరిధర్"

"నువ్వు శంకరాన్ని చేసుకోవాలి....!" అన్నారు నాన్నగారు. నా గుండె ఆగి నంత పనయింది !.... శంకర....! నాకు కాబోయే భర్త... ! !....శంకరం మనిషేనా....?

శంకరం పశ్ర్తాగుమోతు.... ! రౌడీ.... ! ! .... కోపిష్టి.... ! ! ! ఎలావేగడం? అమ్మకుచెబుతాను.... లాభంలేదు. "చావేగా !"అంటుంది. చావే.... ! కాని యీబావ శంకరంబావ కాదు! —శంకరంబావ ఎంత మంచివాడు ! ....కాని ఆశంకరంబావే యిలా మారిపోయాడు !

ఈరౌడీబావను చేసుకునేకంటే చావడం మేలు....! మేనరికం. ..అనిచేస్తున్నారా ?....ఇదిఅబద్ధం !. .శంకరం బావ డబ్బుని చూచి నన్నుఅంటకడు తున్నారు !

ఆనాడూ యింతేచేశారు ! ....బావనన్నుప్రేమించాను పెళ్లిచేసుకుంటా నన్నాడు !.... నేనూయిష్టపడ్డాను.

"వయస్సువుండొద్దా....!....శంకరంబావను చేసుకునే వయస్సునీ కుందా ? అన్నా రప్పుడు. -మరి ఆనాడు లేని వయస్సు యిప్పుడు యెలా వచ్చింది ? ...బావ అలాగే వుండి నేను పెరిగిపోయానా ?....లేక నే నలావుండి... బావ....చిన్నవా డయ్యాడా ?

డబ్బుకోసం.... ! ....కట్నంకోసం.... ! !....సరళని తీసుకువచ్చి బావకు చేశారు ! సరళను చేసుకోవడం బావకు యిష్టంలేదు ! దానికీ బావను చేసుకోవడం యిష్టంలేదు!.... దానిడబ్బును చూసి చేసేశారు !

బావకుమొదట్నుంచీ సరళంటే అసహ్యం ! నల్లగా పిల్లికళ్లూఅదీనూ... !....నేను అందంగావుంటా ననికాదు; కాని సరళకంటే అందంగావుంటాను !

సరళచచ్చిపోయింది ! ...సరళని బావే యేవిషమోపెట్టి చంపాడు ! ... అది నాఅనుమానం...! ఇద్దరూ తీయగా మాటాడుకున్నరోజే లేదు !....ఈపెళ్లివల్లే యింట్లో సుఖంలేక బావ అలాతయా రయ్యాడు !

ఆనాడే చేస్తే యింత అయ్యేదా ? ....బావ యిలా తయా రయే వాడా ? ?.... ఒకనాడు....భయంవేస్తోంది!.... అంతలా కొట్టాడు 'సరళ'ని బావ !

రోకలిబండతో తల బద్దలుకొట్టే వాడే....! నేనువెళ్లి అడ్డు కున్నాను. చిన్న దెబ్బ నాకూతగిలింది!....నిషా వదిలిన తర్వాత నాదెబ్బచూసి ఏడ్చాడు....!....మానమని, చెడు సావాసాలు విడువ మని బోధించాను ! వినలేదు.— మాటాడడం మానేశాను !....కాని చూడకుండా వుండలేక పోయేదాన్ని !

సరళ చచ్చిపోయిన తర్వాత అదీలేకపోయింది !! ఏంచేస్తాను ! బావ స్థితిచూచి ఏడిచే దాన్ని....నాయేడుపు వినేవా ళ్లెవరు ?

సరళ తదనంతరం....బావకొచ్చింది దానిఆస్థి....! ఆఆస్థికి నేనే హక్కుదారాల్ని కాబోతున్నాను !.... కాదు ... నన్ను చేస్తున్నారు !

నాన్నగారుకూడా గట్టిగా చెప్పేశారు ! పెళ్లినిర్ణయాలు అన్నీజరిగి పోయాయి : పెళ్లిపనులు సాగుతున్నాయి ! ... సరళవస్తువులు....నాకు పంపారు ! ....అమ్మా .... అమ్మలక్కలూ మురిసిపోయారు !

వస్తువులు చూశారు. చీరలు చూశారు. డబ్బు చూశారు! అంతే....బావ నెవరూ చూడలా !....త్రాగుబోతు అన్న వారు ఒక రిద్దరే ...!

ఇదేమిటిచెపుమా ! నిజాన్ని నమ్మదు సంఘం....! అబద్ధాన్ని నమ్ముతుందిసంఘం !! సంఘంలో వుండేది యీమానవులేగా. .! వా ళ్లింతే...!

రాత్రి బావిదగ్గరకు వెళ్ళాను !....ఎవరో నన్ను పిలిచారు ! నా లాగనేవుంది....'ఎవరూ ?'అన్నాను...!

"అకాల మృత్యువుని....!నన్ను మీఆడవాళ్లు బాగా ఎరుగుదురు !...మిమ్మల్ని కష్టసమయంలో ....అకాలంలోనే యమునిదగ్గరకు చేరుస్తాను !..నల్లమందు తినిపించి, ఉరితీసుకొనేలా, చెఱువులో. .బావిలోపడేలా, ఎలాగో మీరు చచ్చేలా చేస్తాను"అన్నది నూతిలో బొమ్మ.

"అంటే....ఆత్మహత్య. .?"

"ఉఁ. .మీరంటారు అలా ! అదెంత మంచిది ?..." ఇంతలో నాజడలో పువ్వు బావిలో పడింది !. .నీళ్ళు కదిలాయి ! అది నాలా. . లేదు ! భయంకరంగా తయారయి చేతులుజాచింది !. .కెవ్వునకేకేసి. .పరిగెత్తా

## శంకరం బావ !

పెళ్ళిలో !..కాని అంటేనే ఒళ్ళుగులుగులాడేది !

..పెళ్ళిఅయి పోయింది !.. త్రాగుబోతు శంకరం బావ మూడుముళ్లూ...రెండోమారు వేశాడు !...సరే గతే... నాకూ నేమో !...ఏంచేస్తాం ... పందిట్లో ..పాటలా "తలరాతయెవరుతప్పింపగలరూ..." ?

బావ నేనూ మాటాడుకున్నాం !..బావనెక్కడకూ పంపకూడదు !...ఆదేస్తాను...!

పాటలు పాడేదాన్ని...నృత్యం చేసేదాన్ని..కథలు చెప్పేదాన్ని..అయినా బావ "అలావెళ్లా"ననేవాడు. బయటకు వెడితే..తప్పకుండా తూలుతూవస్తాడు.

తాగుడు వేళఅయ్యేసరికి...నాగుండెల్లో రాయి పడేది ! బావబట్టలువేసుకున్నాడు !..కాఫీ తెచ్చి యిచ్చి— "బావ !..నీకుపేకవద్దా ?" అని అడిగాను.

"అబ్బే.. నేను .. చిన్నపిల్లాణ్ణి..గా !" అన్నాడు వెటకారంగా బావ.

"నాతో ఆడతావా !"

"ఏం..."—కవ్వించి బావను ఆటలో పెట్టాను. ఆట రసవత్తరంగా వుంది !...

"టంగ్..టంగ్.."—ఎనిమిదిగంటలయింది !..నేను వేడి నిట్టూరుపు విడిచాను !..భోజనంచేసిన తర్వాత, మంచి నవల చదవడం ప్రారంభించాను. అదివింటూ బావ నిద్రపోయాడు !

ఒకరోజు సినిమా..మరోనాడు నాటకం..తర్వాత..షికారు.. పిక్నిక్..బావ తాగుడు మర్చేపోయాడు !

అదో..బావ! వస్తున్నాడు..తాగుబోతుబావకాదు !.. నా..శంకరంబావ !యూంది..బావ !!!—

ఇంకేం..రాయనూ ?..కథ బావ లాక్కున్నాడు!..నా ఆలోచనలు గాలిలో కలిసిపోయాయి ! కథ ఆగిపోయింది !

---


శరీర సౌందర్యముపై ప్రసంగము

మీ శరీరచ్ఛాయను యౌవనవంతముగాను, ఆరోగ్యవంతముగాను ఉంచుటకు వ్యాయామము, పరిశుభ్రమైనగాలి ముఖ్యావసరములు.

కాని మీ చర్మమును పైగా జాగ్రత్తపరచుకొనుట అవసరము

మైసూరు సేండల్ సబ్బు

ప్రశస్తమైన సరకులతో తయారుకాబడినది.

చర్మమును శుభ్రపరచి, శరీరమునకు కాంతిని ఇచ్చును.

నేడే వాడి చూడండి

మైసూర్ సేండల్ సబ్బు

శరీర సౌందర్యమునకు ముఖ్యావసరము

ఎన్నికగన్న అన్ని షాపులలోనూ లభించును

గవర్నమెంటు సోపు ఫేక్టరీ

బెంగుళూరు